# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 140 | వరంగల్ | ఆదివారం, 15 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02




# హంగ్‌లను కోల్పోవద్దు

- ఆయా మున్సిపాలిటీల బాధ్యత ఇంచార్జి మంత్రులదే
- సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం
- అధిక పురపాలికల్లో కాంగ్రెస్ కే విజయ అవకాశాలు




**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి కనబరిచే స్వతంత్ర అభ్యర్థులను గుర్తించి చేర్చుకోవాలన్నారు. హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో శనివారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, అనంతరం పరిమాణాలపై ముఖ్యమంత్రి నాయకులతో సమావేశమై చర్చించారు. ఎక్స్ అఫీషియల్ ఓట్ల వినియోగంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజా పాలనపై నమ్మకానికి ఈ ఎన్నికలు నిదర్శనమని వెల్లడించారు. మున్సిపాలిటీల అభివృద్ధి తమ కర్తవ్యం అని తెలిపారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు సీఎంను కలిసి మద్దతు తెలిపారు. సమావేశంలో బట్టి విక్రమార్క, లక్ష్మణ్, సీతక్క, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, అజారుద్దీన్, వివేక్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.



## నిరుపయోగంగా మార్చురీ భవనం

- రూ. 10 లక్షలతో నిర్మాణం, మరి ప్రారంభం ఎప్పుడో!


2




## బ్రహ్మోత్సవాలకు
# సకల సౌకర్యాలు

- పారిశుద్ధ్య పనులకు అత్యంత ప్రాధాన్యం
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

(కమ్మగాని రమేష్, సీనియర్ జర్నలిస్టు)


శ్రీ సోమేశ్వర శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా, సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం, విద్యుత్, పోలీస్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, ఇతర అధికారులతో శనివారం దేవస్థానం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భద్రత చర్యలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అలాగే వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిచే విధంగా చూడాలని సూచించారు. 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ శాఖ తెలుపగా.. అవసరమైతే అదనంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని..పారిశుద్ధ కార్మికులకు డ్రెస్ కోడ్ తో పాటు దశలవారీగా విధులు కేటాయించాలన్నారు. సమావేశంలో ఆలయ ఈఓ లక్ష్మి ప్రసన్న, DRDO వసంత, ఏసీపి నర్సయ్య, విద్యుత్ శాఖ డిఈ సారయ్య, ఎంపీడీవో వేదవతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ నవీన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 15 ఫిబ్రవరి 2026



# విద్యుత్తు కాంతులతో క్షీరగిరి క్షేత్రం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరి క్షేత్రం విద్యుత్ దీపాలతో విరాజల్లుతుంది. మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని స్వామి వారి దర్శన కోసం భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. నేడు నిర్వహించే కల్యాణ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈ ఓ లక్ష్మీప్రసన్న తెలిపారు.

# సోమేశ్వరాలయంలో మహా జాతర ప్రారంభం

**పాలకుర్తి, పాలకుర్తి టౌన్:** శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు, మహా జాతర ప్రారంభమైంది. ధ్వజారోహణ, గణపతి పూజతో వేద పండితులు, అర్చకులు జాతరను శనివారం ప్రారంభించారు. సర్పంచి విజయ నాగన్న గౌడ్, ఏసిపి నరసయ్య, అర్చకులు లక్ష్మన్న, అనిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





# ఫైర్ ఇంజన్ కార్యాలయ నిర్మాణం ఎప్పుడో!

### ఫైర్ ఇంజన్ కు నిలువ నీడ ఎక్కడ?

**పాలకుర్తి వాణి , పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంకు శాశ్వత భవనం లేదు. గత కొన్నేళ్లుగా సోమేశ్వరాలయ పరిధిలో తాత్కాలిక నివాసాన్ని అధికారులు ఏర్పాటు చేసుకున్నారు. శాశ్వత భవన నిర్మాణం లేకపోవడంతో ఫైర్ ఇంజన్ ఎండలో ఎండుతూ.. వానలో తడుస్తూ.. పాడవుతుంది. అధికారులు, సిబ్బంది కూడా విధులు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలిక గదుల్లో సరైన సౌకర్యాలు, వసతులు లేవని వాపోతున్నారు. శాశ్వత భవనం మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. గతంలో మంజూరైన నిర్మాణం మాత్రం చేపట్టలేదు. ఖుషి గుట్ట పరిసరాల్లో శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై అధికారిని వివరణ కోరగా ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేశామన్నారు.



# అమరవీరుల జవాన్లకు నివాళి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : బ్లాక్ డే సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లో ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లిస్బెత్ మాట్లాడుతూ.. పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లతో పాటు దేశాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని అన్నారు.



# నిరుపయోగంగా మార్చురీ భవనం

### రూ. 10 లక్షలతో నిర్మాణం, మరి ప్రారంభం ఎప్పుడో!

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** నియోజకవర్గ కేంద్రంలోని పాలకుర్తి ప్రభుత్వ వైద్యశాలలో మార్చురీ భవనం నిరుపయోగంగా మారింది. సుమారు నాలుగేళ్ల క్రితం దాదాపు రూ.10 లక్షలతో నిర్మించారు. ఆ భవనాన్ని ఇప్పటికీ ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా పిచ్చి మొక్కలకు ఆవాసంగా మారింది. స్థానికంగా మార్చురీ లేకపోవడంతో వివిధ ప్రమాదాల్లో చనిపోయిన వ్యక్తుల మృతదేహాలను జనగామ ఏరియా వైద్యశాల, వరంగల్ ఎంజీఎం కు తరలించి పోస్టుమార్టం చేయించాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా భవనాన్ని ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులను వివరణ కోరగా పాలకుల దృష్టికి తీసుకెళ్తామని సమాధానం ఇచ్చారు.




## ప్రైవేట్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశం

పాలకుర్తిలోని విస్నూర్ రోడ్ లో ఓంసార్ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్, ఫార్మాసిస్ట్ కావలెను.

అర్హత ఉన్నావారు ఓంసార్ హాస్పిటల్ పాలకుర్తి నందు సంప్రదించగలరు.

కాంటాక్ట్ : 8374931595,
79810 99154

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341